# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 01 సెప్టెంబర్ 2024 Digital Edition





## హర్యానా అసెంబ్లీ ఎన్నికలు:

### పోలింగ్ తేదీ మార్పు.. కారణం ఇదే




ప్రజా గొంతుక డెస్క్

ఢిల్లీ: హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీని అక్టోబర్ 5కు మారుస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అక్టోబర్ 1న పోలింగ్ నిర్వహించాల్సి ఉండగా.. అక్టోబర్ 5కు మార్పు చేసింది. తొలుత అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టాలని నిర్ణయించగా.. జమ్మూకశ్మీర్తో పాటే అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడించనుంది.బిష్ణోయ్ కమ్యూనిటీ నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. శతాబ్దాల నాటి అసోజ్ అమావాస్య ఉత్సవాల్లో పాల్గొనేందుకు హర్యానాలోని బిష్ణోయ్ కమ్యూనిటీ ప్రజలు రాజస్థాన్కు భారీగా తరలివస్తారు. దీంతో ఎన్నికల సంఘానికి జాతీయ, స్థానిక పార్టీలు.. అఖిల భారత బిష్ణోయ్ మహాసభల నుంచి వినతులు వచ్చాయి. దీంతో ప్రజాస్వామ్యంలో సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలన్న ఉద్దేశంతో పోలింగ్ తేదీలను మార్చినట్లు ఈసీ ప్రకటించింది.హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలు ఉండగా, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 40 సీట్లను బీజేపీ సాధించింది. దుష్యంత్ సింగ్ చౌతాలా నేతృత్వంలోని జననాయక జనతా పార్టీ (జేజేపీ)తో పొత్తు పెట్టుకుని అధికారం చేపట్టింది. ప్రస్తుత ఎన్నికల్లో అధికార బీజేపీ హ్యాట్రిక్ కొట్టడానికి ప్రయత్నిస్తోంది.

## భారీ వర్షాలు: సీఎం రేవంత్ కీలక ఆదేశాలు,

### హైదరాబాద్‌లో స్కూల్స్ బంద్



ప్రజా గొంతుక డెస్క్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భారీ వర్షాల పరిస్థితులపై ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో మాట్లాడారు. ముఖ్యంగా మున్సిపల్, విద్యుత్, వైద్యారోగ్య, రెవెన్యూ శాఖల యంత్రాంగం మరింత చురుకుగా వ్యవహరించేలా చూడాలని సీఎస్‌కు సూచించారుభారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ రెడ్?అలర్ట్?జారీ చేసింది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా హైదరాబాద్?లోని అన్ని రకాల పాఠశాలలకు సోమవారం జిల్లా కలెక్టర్?సెలవును ప్రకటించారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆదేశాలుజారీ చేశారు.హైదరాబాద్?జిల్లాలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏ విధమైన ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్?ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్?, పోలీస్?, విద్యుత్?, ఆర్?అండ్?బీ శాఖలతో పాటు జీహెచ్?ఎంసీ అధికారులు కూడా నిరంతరం విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## హుసేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే




### అంతర్జాతీయ స్థాయిలో మ్యూజియం

తెలంగాణలో బౌద్ధ పర్యాటక స్థలాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా హైదరాబాద్లోని హుసేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే నిర్మిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. దాంతో పాటు నల్లగొండలోని నాగార్జున సాగర్ లో ఉన్న బుద్ధవనంలో అంతర్జాతీయ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని, బ్యాక్ వాటర్ వరకు బోటింగ్ ను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నది.వీటితోపాటు ఫణిగిరి, నేలకొండపల్లి టూరిజం సర్క్యూట్, హైదరాబాద్ హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్ వే ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. హైదరాబాద్ – నాగార్జునసాగర్ మధ్య నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి ప్రతిపాదన తీసుకొచ్చిన తెలుస్తున్నది.తెలంగాణలో టూరిజం శాఖపై ప్రత్యేక దృష్టి సారించింది ప్రభుత్వం. ఆలయాలు, ఇతర టూరిజం స్పాట్స్ అభివృద్ధిపై కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే, రాష్ట్రంలో ఉన్న బౌద్ధ పర్యాటక స్థలాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దేశ విదేశాల్లోని బుద్ధిస్టులను ఆకట్టుకునేలా బుద్ధవనంలో ఇంటర్నేషనల్ మ్యూజియం నెలకొల్పే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.కొత్త టూరిజం పాలసీలో భాగంగా తెలంగాణలో చారిత్రకంగా పేరొందిన ఫణిగిరి, నేలకొండపల్లి, నాగార్జునసాగర్ బుద్ధ క్షేత్రాలతో పాటు హుస్సేన్? సాగర్?లో ఉన్న విగ్రహాన్ని ఒకే టూరిజం సర్క్యూట్గా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశీ దర్శన్ 2.0 స్కీమ్?లో భాగంగా బుద్ధవనం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్‌ను పంపించింది. రూ.25 కోట్ల అంచనాలతో బుద్ధవనంలో బుద్ధిస్ట్ డిజిటల్ మ్యూజియం అండ్ ఎగ్జిబిషన్, డిజిటల్ ఆర్కివ్స్ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించింది. వీటితో పాటు తాజాగా ఇంటర్నేషనల్? బుద్ధ మ్యూజియాన్ని ఈ ప్రణాళికలో పొందుపరచనుంది.

## ఇంటి పేపర్లు దొరికినచో ఇవ్వగలరు



ప్రజాగొంతుక న్యూస్ ఆగస్టు 31, తుర్కపల్లి.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, శామీర్పేట్ మండల్, తుర్కపల్లి గ్రామంలో సర్వే నంబర్209, ప్లాట్ నెంబర్72 , 72 గజాల స్థలంలో నార్త్ ఫేస్, కీసరి నరసింహ, తండ్రి కీసరి వెంకటయ్య సంబంధిత ఇంటి స్థలం గల ఇంటి పేపర్లు జిరాక్స్ తీయడానికి తుర్కపల్లి ఊరిలో ఉన్న జిరాక్స్ సెంటర్ కి వెళ్లి జిరాక్స్ తీసుకొని ఇంటికి వెళ్లి చూసేసరికి స్థలానికి సంబంధించిన ఒరిజినల్ ఇంటి పేపర్లు కనిపించలేదు, కావున మళ్ళీ తిరిగి అదే రహదారిలో చూసుకుంటూ ఆ జిరాక్స్ సెంటర్లో అడగడం జరిగింది, ఆ జిరాక్స్ సెంటర్లో ఇంటి పేపర్లు దొరకలేదు. కావున నా ఇంటి పేపర్లు ఎవరికైనా దొరికితే దయచేసి ఈ నెంబర్ కి సమాచారం అందించగలరు. ..పేరు కావ్య..ఫోనె: 79816 14626.

# ఆంజనేయ స్వామి దేవాలయంలో మృత్యుంజయ హెూమం.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 31:

మెదక్ జిల్లా. శివంపేట మండలం చిన్న గొట్టిముక్కుల చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శని త్రయోదశి పురస్కరించుకొని నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఆలయంలో మృత్యుంజయ హెూమం, శ్రీ సహకార ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకాలు, స్వామివారికి చెందిన అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలు కల్పించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కౌన్సిలర్ నాగేష్, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ సూర్యం చౌహన్, మంతూరి రమేష్ గౌడ్, కొడకాంచి గణేష్ గౌడ్, కాముని నాగేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేసిన నల్లగొండజిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డికోరారు.అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైనచోట సహాయ సహకారాలు అందించాలన్నారు.మరో రెండు రోజులపాటు వర్షాలు కురియనున్న దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలిమట్టి మిద్దెలు ,కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండొద్దు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పించడం జరుగుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మూసి ప్రాజెక్టుల గేట్లు తెరిచినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలిప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు, నది పరివాహక ప్రాంతాలలో నీటిలోకి ఎవరు వెళ్లొద్దు .పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దు ఈత కొట్టేందుకు యువత నదులు ప్రాజెక్టుల వద్ద నీటిలోకి దిగవద్దుమత్స్యకారులు చేపలు పట్టేందుకు నీళ్లలోకి వెళ్ళవద్దు పిల్లలు, పెద్దలు నీటి ప్రాంతాల వద్ద సెల్ఫీలు దిగేవారు అప్రమత్తంగా ఉండాలివర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల కు షార్ట్ సర్క్యూట్ వచ్చేందుకు అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు, పశువులు వెళ్లొద్దువిద్యుత్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలివిద్యుత్ అధికారులు ఎక్కడైనా షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉన్న వాటిని గుర్తించి ముందే తొలగించాలి వర్షం ,గాలుల కారణంగా ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపోయిన, స్తంభాలు ఒరిగిపోయిన తక్షణమే సరిచేయాలి మున్సిపల్ ప్రాంతాలు, గ్రామాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలిఎక్కడైనా నీరు నిలువ ఉంటే తక్షణమే నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలి మున్సిపాలిటీలు ,గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలికల్వర్టులు, రోడ్లు పొంగిపొర్లుతున్నట్లయితే వాటిని దాటే సాహసం ఎవరుచేయొద్దుఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అలాంటి ప్రదేశాలలో తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి . బారికేడ్లు ఏర్పాటుచేయాలి మోటార్ బైకులు వాహన దారులు పొంగి పొర్లి ప్రవహించే కల్వర్టులు, వాగులను దాటే సాహసంచేయవద్దు.వర్షం వల్ల రోడ్లపై చెట్లు విరిగిపడినట్లయితే తక్షణమే తొలగించాలినీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు వర్షాల కారణంగా చెరువులు ,కుంటలు ఎక్కడైనా నిండి తెగిపోయేందుకు ఆస్కారం ఉన్నచోట తక్షణమే వాటిని గుర్తించి రక్షణ చర్యలుచేపట్టాలి వర్షం వల్ల రైతులు పంటలు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సరైన సూచనలు, సలహాలుఇవ్వాలివర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు తక్షణ చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి అవసరమైన మందులు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలి రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైనచోట సహాయక చర్యలను చేపట్టాలి జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు అందరూ జిల్లా యంత్రంగానికి అందుబాటులో ఉండాలి

# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అఖిల భారత బంజార సేవా సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు రాహుల్ నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లపూర్ పరిధిలోని హన్మ్య నాయక్ తాండకు చెందిన అఖిల భారత బంజార సేవా సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు రాహుల్ నాయక్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. వాయుగుండ ప్రభావంతొ రాష్టంలో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ...గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం మరో రెండు, మూడు రోజుల పాటు ఉధృతంగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తాయని పరిగి నియోజకవర్గంలోని వివిధ మండలాల,గ్రామ ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని మానవత్వ దృక్పధంతొ సూచించారు.ఈ వర్షాలు రెండు, మూడు రోజులు ఇదే విధంగా కొనసాగే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు అందరూ ఎక్కడా ఉన్న సురక్షిత ప్రాంతాలలో ఉండాలని అన్నారు.అత్యవసరం అయితే తప్ప బయటికి రావద్దని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో శీతిల వ్యవస్థలో ఉన్న పురాతన ఇల్లలో ఉండే వారు తాత్కాలిక పునరావాసం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ముఖ్యంగా వర్షాకాలంలో ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకొని ఆరోగ్యంగా ప్రజలు ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఎవరికైన అత్యవసర ఆపద సమయంలో తక్షణ సహాయ సహకరాల కోసం ప్రభుత్వ ఉన్నతధికారులను సంప్రదించగలరని పేర్కొన్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే. ఫిర్యాదుల బాక్స్ ల ద్వారా వచ్చిన అర్జీ లను వెంటనే పరిష్కారం చేయాలనీ తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు

పిర్యాదులు పరిష్కరించాలని తహసీల్దార్ లకు ఎమ్మెల్యే తరుపున దరఖాస్తులు అందజేసిన బీజేపీ నాయకులు

రామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. న్యూస్. కరుణాకర్. ఆగస్టు 31.24.



కామారెడ్డి నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గ్రామగ్రామాన ఏర్పాటు చేసిన పిర్యాదుల పెట్టెలో మండలానికి సంబంధించి ప్రజలు వేసిన పిర్యాదుల వివరాలను రామారెడ్డి మండల కేంద్రం లో స్థానిక తహసీల్దార్ కు మండల బీజేపీ నాయకులు ఎమ్మెల్యే తరుపున దరఖాస్తులను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమణ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు ఉంటే నేరుగా తనకే సంప్రదిస్తే పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఫిర్యాదుల పెట్టేను ఏర్పాటు చేశారని అందులో వచ్చిన వ్యక్తిగత సమస్యలు, విద్య, వైద్యం కి సంబంధించిన సమస్యలు తన పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తున్నారని, అందులో భాగంగా వచ్చిన ఫిర్యాదుల్లో రెవెన్యూ, రేషన్ కార్డులకు సంబంధించిన పిర్యాదులను తహసీల్దార్ . వీటి పరిష్కారం విషయంలో అధికారులు ఎమ్మెల్యే వివరణ ఇస్తారని అన్నారు.మండలానికి సంబంధించి తహసీల్దార్ కీ 6 పిర్యాదులు. కావున నియోజకవర్గ ప్రజలు ఏ సమస్య ఉన్నా పిర్యాదుల పెట్టెలో వేస్తే నేరుగా ఎమ్మెల్యే దృష్టికి పోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి 42 వార్డ్ కౌన్సిలర్ పండ్ల ప్రవీణ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి,రామారెడ్డి మండల ఇంచార్జి రాజశేఖర్. అన్నారం అధ్యక్షులు పిప్పర నరేష్,మద్దికుంట అధ్యక్షులు ముత్యాల రాజు,జిల్లా.ఎస్టీ ప్రధాన కార్యదర్శి రంజిత్ రాథోడ్ బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రావణమాసం చిన్నజాతరకు రావాలని ఎమ్మెల్యే టిఆర్ఆర్ కు ఆహ్వానం



దేవాలయం కార్యనిర్వహణధికారి జి. సుధాకర్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండ వెలికిచర్ల పరిధిలోని ఏకశిలా పర్వతంగా పేరుగాంచిన శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం చివరి సోమవారం చిన్నజాతర వేడుకలకు ముఖ్య అతిథులుగా పరిగి శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి రావాలని,దేవాలయం కార్యనిర్వహణధికారి జి.సుధాకర్ తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ సోమవారం చిన్నజాతర వేడుకలలో భాగంగా తేది :2-9-2024 న ఉదయం స్వామి వారికి అభిషేకం,సాయంత్రం బండ్లు తిరుగును (శకటోస్తవం ) 3-9-2024 సర్వదర్శనం ఉంటుందని అన్నారు.ఈ ఉత్సవాలకు,చిన్నజాతర వేడుకలకు నియోజకవర్గంలోని స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు పాండు శర్మ, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# అన్నంలో పురుగులు వస్తున్నాయి..



విద్యార్థినిల ఆవేదనలు.

విద్యార్థినిల సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తుతా.

పాలమాకుల గురుకుల పాఠశాలను సందర్శించిన హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి కార్తీక్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31 చిక్కిరి శ్రీకాంత్

అన్నంలో పురుగులు వస్తున్నాయని చెబితే మమ్మల్ని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాలమాకుల గురుకుల విద్యార్థినిలు.నిన్న రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పాలమాకుల గురుకుల పాఠశాలను శనివారం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు.ఇందులో భాగంగా గురుకుల పాఠశాల విద్యార్థినులు వారి ముందు తమ గోడు వెళ్ళబోసుకొని వెక్కి వెక్కి మరీ




ఏడ్చారు.అంతేకాకుండా రోజు ఐదు లీటర్ల పాలు పక్కన పెట్టుకుని రోజంతా ఉపాధ్యాయులు చాయ్ తాగుతారని బాలికలు చెబుతున్నారు.అంతేకాదు ఉపాధ్యాయులు సమయానికి రాకుండా 12 గంటలకు వచ్చి,మళ్ళీ సమయం కాకముందుకు వెళ్లిపోతారని తెలిపారు.తాము పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు,తమ పట్ల ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్న తీరు గురించి విద్యార్థులు పూర్తిగా వివరించారు.తమకు మంచినీళ్లు సరిగా ఇవ్వడం లేదని,మంచి ఆహారం కూడా పెట్టడం లేదని,తమకు సైన్స్ ల్యాబ్ లేదని,షూస్ బట్టలు కూడా సరిగా ఇవ్వడం లేదని హరీష్ రావు ముందు విద్యార్థినులు విలపించారు.ఇదంతా విన్న హరీష్ రావు ఈ విషయంపై అధికారులకు వివరిస్తానని,అలాగే అసెంబ్లీలో కూడా ఈ అంశం లేవనెత్తుతానని తెలిపారు.గురుకుల పాఠశాల విద్యార్థినిలకు న్యాయం జరిగే వరకూ వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు...

## ప్లేట్లెట్స్ దానం చేసిన రమేష్ రెడ్డి




కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్.ఆగస్టు 31.

జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులుజి బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్

కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరం తో చికిత్స పొందుతున్న సాయి (23) అనే పేషంట్ కి ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం కావడంతో పేషంట్ కుటుంబసభ్యులు.కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో ఒక్క ఫోన్ కాల్ తో స్పందించిన లింగాపూర్ వాసి రమేష్ రెడ్డి ఒక ప్రాణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో వెంటనే వచ్చి ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ రమేష్ రెడ్డి కి ఎప్పుడు ఫోన్ చేసిన వెంటనే వచ్చి అతను ఇస్తూ వాళ్ళ లింగాపూర్ గ్రామస్థులతో బ్లడ్ ఇప్పిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇలాగే యువత మానవత్వంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఫోన్ చేయగానే వచ్చి ప్లేట్లెట్స్ దానం చేసిన రమేష్ రెడ్డి కి జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు,కే బి ఎస్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత.



శివంపేట.ప్రజాగొంతుక న్యూస్, ఆగస్టు 31:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాల లో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్క్ బుక్స్, నోట్ బుక్స్, మరియు స్టేషనరీ వస్తువులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ ప్రతినిధులు శ్రీ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయుని అరుణ పాల్గొన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన ప్రతినిధులు, నాయకులు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని నివాసం వద్ద పలువురు నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. జన విజ్ఞాన వేదికకు సంబంధించిన ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ను ఐదవ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. సూరారం డివిజన్ కు చెందిన నాయకులు స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడతానని వారికి హామీ ఇచ్చారు.

## నేడే పాంబండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ.

హాజరుకానున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 31 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పాంబండ గ్రామంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదివారం రానున్నట్లు జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాదిగ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు సకాలంలో విచ్చేసి విగ్రహావిష్కరణ విజయవంతం చేయగలరని కోరుతున్నారు.

## గాంధీ పార్క్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



/తాడూరి శిరీష కౌన్సిలర్ చౌటుప్పల్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని గాంధీ పార్క్ కు సంబంధించిన నిధులను ఒక సంవత్సరం క్రితం మంజూరి చేయడం జరిగినది.ఇట్టి పనులకు సంబంధించి కాంట్రాక్టర్ పనులు చేసే విషయంలో ఆలస్యం జరుగుచున్నది కావున చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుకు చౌటుప్పల 12వ వార్డు కౌన్సిలర్ తాడూరి శిరీష వినతిపత్రం ఇవ్వడం జరిగినది.ఇట్టి పనులను త్వరగా తమరు గాంధీ పార్క్ అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి పనులను పూర్తి చేసే విధంగా మరియు గాంధీ పార్క్ ప్రజలు లోతట్టు ప్రాంతంలో ఉన్నారు కావున తక్షణమే చర్యలు చేపట్టి డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయించగలరని చైర్మన్ ను కోరారు.అదేవిధంగా గాంధీ పార్క్ లో గల శివలింగం వాటర్ లో పూర్తిగా మునిగిపోవడం జరిగినది. కావున తక్షణమే చర్యలు చేపట్టవలసిందిగా కోరారు.

## గ్రామ పంచాయతీ కార్మికుడు మారయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి..

పైళ్ల గణపతి రెడ్డి

వలిగొండ ఆగస్టు 31 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సుమారు 35 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ వాటర్ మెన్ పల్లెర్ల మారయ్య శనివారం. ఉదయం రెండు గంటలకు గుండెపోటుతో మరణించడం జరిగింది ప్రభుత్వం వెంటనే ఆ. కుటుంబాన్ని ఆదుకొని ఇన్సూరెన్స్ ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రస్తుతం తాజా మాజీ సర్పంచ్ అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా కార్మికులందరికీ 21 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని ప్రతి కార్మికునికి ఈఎస్ఐ పిఎఫ్ ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని చనిపోయిన కార్మికులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలు వెంటనే అదే రోజు ఇవ్వాలని కోరారు అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఉద్యోగస్తునికి పిఆర్సి వచ్చింది. రెండవ పియర్సి కూడా రావడానికి అవకాశం ఉంది కానీ గ్రామపంచాయతీ కార్మికులకు ఎలాంటి పిఆర్సి వర్తించలేదు కావున ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని జేఆర్వోలుగా నియమిస్తానన్న ప్రభుత్వం అందులో గ్రామ పంచాయతీలో చదువుకున్న కార్మికులందరికీ అర్హత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం జిల్లా నాయకులు మధు లలిత రాములు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## బిజేపి మండల సభ్యత్వ నమోదు కార్యశాల

ప్రతి బూత్ లో రెండు వందల సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్య సాగర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ రూరల్ మండల సభ్యత్వ నమోదు కార్యశాల బీజేపీ జనగామ రూరల్ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనగామ మండలంలోని ప్రతి బూత్ లో రెండు వందల సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్య సాగర్ రెడ్డి అన్నారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మళ్ళీ సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులుమార్క ఉపేందర్ గౌడ్,జిల్లా కార్యదర్శి సరికొండ విజయ భాస్కర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు నామాల మహేందర్ గౌడ్,మారపాక అనిల్,బండ శ్రీనివాస్,సభ్యత్వ నమోదు ప్రముఖ్ ఈర్ల నవీన్,దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్క స్వామి,యువ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దడిగే రవి కుమార్,గుండెల్లి రాజశేఖర్ యాదవ్,యువమోర్చ మండల అధ్యక్షులు కీర్తి వెంకటేష్,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు బీజ్జ రమేష్,శ్రీమన్నారాయణ,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## హాలియా నూతన మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన యం రామ దుర్గారెడ్డి



(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి// షేక్ షాకీర్ //హాలియా మున్సిపాలిటీ //నల్లగొండ జిల్లా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పురపాలక సంఘం హాలియా కార్యాలయం నందు నూతన మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన యం రామ దుర్గారెడ్డి ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన ఎం.డి మున్వర్ అలీ బదిలీపైచండూరు మున్సిపాలిటీకి వెళ్లడం జరిగింది.

## రక్తదానం చేయడం అభినందనీయం

డిటిఎఫ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

జిల్లా విద్యా శాఖ అధికారి కె. అశోక్




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: డిటిఎఫ్ ఉపాధ్యాయులు పాఠశాలలో వృత్తినిబద్ధతో పనిచేస్తూనే సామాజిక సేవాకార్యక్రమాల్లో భాగంగా రక్త దానం నిర్వహించడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ అన్నారు.డెంగీ జ్వరం పీడితుల సహాయార్థం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రం లోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో నిర్వహించిన రక్త దాన శిబిరాన్ని ఆయన మెడికల్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ భట్ గారితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. డిటిఎఫ్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఎంతగానో అభిందిస్తున్నాను అన్నారు. మెడికల్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ భట్ మాట్లాడుతూ రక్త దానం పై సమాజంలో అనేక అపోహలు ఉన్నాయి అని ఆ అపోహలను తొలగించి రక్తదానానికి సమాజం ముందుకు వచ్చేలా చేయడం ఉపాధ్యాయులతోనే సాధ్యం అవుతుంది అన్నారు.ఆ కర్తవ్యాన్ని డిటిఎఫ్ ఉపాధ్యాయులు నెరవేరుస్తారనే నమ్మకం నాకు ఈ రోజు ఈ శిబిరం ద్వారా కలిగింది అన్నారు. జోరు వానలో దాదాపు 30మంది ఉపాధ్యాయులు రక్తదాన శిబిరానికి రావడం గొప్ప విషయం అన్నారు.మండల విద్యాధికారి ఎన్. రవి గారు మాట్లాడుతూ డిటిఎఫ్ సామాజిక బాధ్యత ను ఈ విధంగా నెరవేర్చిందుకు జిల్లా శాఖను అభినందిస్తున్నాను అన్నారు.డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య మాట్లాడుతూ అదనపు కలెక్టర్ బి. ఎస్ లత సూచన మేరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని,ఇక ముందు కూడా ప్రతి సంవత్సరం కొనసాగించడానికి కృషి చేస్తాం అన్నారు. శిబిరం ఏర్పాటు లో సహకరించిన మెడికల్ ఆఫీసర్ రాకేష్ కి, ఆర్ ఎమ్ వో ప్రశాంతి గారికి, సంధ్య లకు కృత్జ్ఞతలు తెలిపారు .ఈ శిబిరానికి అతిదులుగా పేదల డాక్టర్ రంగారెడ్డి, సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్, న్యాయవాది లింగంపల్లి భద్రయ్య, చామకూరి నర్సయ్య హాజరు అయినారు. రక్త దాన శిబిరంలో ఎలక్ట్రీకల్ ఏఇ రావులకొల్లు శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వి. రావ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం. దశరథ రామారావు,కె. యోగానంద్, చకిలం కవిత, జిల్లా ఉపాధ్యక్షులు జి. ఆనందభాస్కర్, జె. రమణ, జిల్లా కార్యదర్శులు జి. వెంకటేశ్వర్లు, బి. క్రాంతికుమార్, సి. హెచ్. యాదగిరి, షేక్ ఉమర్,చర్లపల్లి వెంకటయ్య, నామ వీరయ్య, మిర్యాల మధు,భీమరాజు వెంకటమల్లు,నాయకపు పరమేష్,గంపల అంతయ్య, కొరివి మధు, బయ్య దేవేందర్,బాసాని శ్రీహరి, అంగోతు రాంసింగ్,పాల్వాయి బిక్షం,జి.రమేష్,సి. హెచ్ రమాదేవి, ఎన్.సతీష్ కుమార్,భరపటి సిరిచందన, రేపాక జాగృతి, రేపాక సాయి శ్రీహర్ష, ఏనుగుతల ఉపేందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బారాస నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి రామ్మూర్తి ఇటీవల మరణించిన విషయం విధితమే.బాధిత కుటుంబాన్ని శనివారం పెంబర్తి బారాస నాయకులు పరామర్శించారు. బారాస పార్టీ తరఫున బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆపదలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.తక్షణ సహాయంగా మాజీ మార్కెట్ ఛైర్మన్ బాల్దే సిద్దిలింగం ఆదేశాల మేరకు పాశం రాజిరెడ్డి,చిన్నబోయిన రేఖా రాజు,మాచర్ల బాలకృష్ణ,యండి జహీర్,చల్లగురుగుల శ్రీనివాస్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులకు రూపాయలు పదివేలు (10000) ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు బారాస నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిషన్,రమేష్,యాదగిరి,ఎల్లయ్య, ఆత్మకూరి శ్రీనివాస్,పాలిష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయుడిలోని గొప్ప లక్షణాలు:

ప్రజా గొంతుక ఆగస్టు 31 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



హనుమంతుడు, హనుమాన్, ఆంజనేయుడు ఇలా రకరకాల పేర్లు కలిగాడు ఆ ఆంజనేయ స్వామి. ఏ పేరుతో పిలిచినా పలికే హనుమంతుడి భక్తులు చాలా ఎక్కువే. బలవంతుడు, శక్తి సామర్థ్యాలు చాలా ఎక్కువ కలిగిన దేవుడు హనుమంతుడు. అందుకే హనుమాన్ గురించి ఆలోచించగానే ముందుగా గుర్తొచ్చేది ఆయన బలం. అంతేకాదు హనుమంతుడంటే ధైర్యానికి మారుపేరు. అందుకే ఎన్నో గొప్ప గుణాలు కలిగిన హనుమంతుడి నుంచి మనం నేర్చుకోవాల్సిన జీవిత పాఠాలు ఎన్నో ఉన్నాయి. ఆంజనేయుడిని ఎక్కువగా పూజించడానికి ముఖ్య కారణం.. అతని నిజాయితీ, మానవత్వం, బలం, జ్ఞానం, నిజమైన భక్తిని కలిగి ఉండటమే. హనుమంతుడికి ఉన్న భక్తి పారవశ్యం ఎవరిలోనూ చూడలేం. అంతటి గొప్ప భక్తిని సీతారామ లక్ష్మణులపై ఆంజనేయుడు చూపిస్తాడు. అంతేకాదు పిల్లలు, యువతరానికి చాలా ఆదర్శంగా నిలిచే గొప్ప దైవం హనుమంతుడు. ఇంతటి గొప్ప గుణాలు కలిగి ఉన్న ఆంజనేయ స్వామి నుంచి మనం నేర్చుకోవాల్సిన జీవిత పాఠాలేంటో ఇప్పుడు చూద్దాం.. బలం, వినయం మనందరికి తెలుసు హనుమంతుడి బలానికి ప్రతీక. కానీ ఇప్పటికీ.. హనుమంతుడంటే.. రామ భక్తుడే. ఇది మనం నేర్చుకోవాల్సిన గొప్ప సందేశం. ఎందుకంటే.. మన చేతుల్లో పవర్ ఉందంటే.. మనలోని వినయాన్ని కోల్పోతాం. కానీ.. నిజాయితీగా ఉండే వాళ్లు.. ఎంత గొప్ప స్థానంలో ఉన్నా.. వినయ, విధేయతల్లో ఎలాంటి మార్పు లేకుండా.. సాధారణంగా ఉండటమే గొప్ప లక్షణం. అలాంటి గొప్ప నీతిని హనుమంతుడి ద్వారా మనం నేర్చుకోవాలి. ధైర్యం శత్రువులతో పోరాడాల్సి వచ్చినప్పుడు హనుమంతుడు నిజమైన ధైర్యాన్ని చూపిస్తాడు. తన కంటే వందరెట్లు బలవంతుడైనా.. తనలోని ధైర్యాన్ని మాత్రం కోల్పోడు ఆంజనేయ స్వామి. ఈ గొప్ప లక్షణాన్ని తన భక్తులందరూ అలవరుచుకోవాలని సూచిస్తాడు. లొంగిపోవడం నిజాయితీగా లొంగిపోవడం అనేది.. జ్ఞానోదయానికి అసలు రహస్యం. తాను ఎంత గొప్ప వ్యక్తి అయినా.. తనను తాను శ్రీరామ చంద్రుడికి అర్పించుకున్న గొప్ప భక్తుడు ఆంజనేయుడు. నిజాయితీగా ఆ తన దైవానికి లొంగిపోయినప్పుడే మనలోని అహం నాశనమవుతుంది. సహాయ గుణం తన చుట్టూ ఉన్నవాళ్లకు సహాయం చేసే గొప్ప గుణం హనుమంతుడిలో ఉంది. మనందరికీ తెలుసు.. అత్యంత బలగం కలిగిన రావణ లంకకు వెళ్లి.. వాళ్లతో పోరాడిన మెన్నత భక్తుడు ఆంజనేయుడు. శ్రీరామ చంద్రుడు, సుగ్రీవుని మధ్య సంధి కుదర్చడంలో.. హనుమంతుడు ప్రత్యేక పాత్ర పోషించాడు. ప్రస్తుత రోజుల్లో సంధి కుదిరించే లక్షణాలు కలిగి ఉండటం వల్ల మనం ఉన్నత స్థానాలకు చేరవచ్చు. నిలకడ స్వభావం హనుమంతుడు సముద్రాలు దాటి లంక చేరుకున్నారు. ఈ గొప్ప కార్యం ద్వారా అతని ఓర్పు, నిలకడ స్వభావాన్ని తెలుసుకోవచ్చు

## మంగ మౌనిక పుట్టిన రోజు కానుకగా మొక్క పంపిణీ

పెంబర్తి బర్త్ డే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్క నాటి పుట్టినరోజు వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన మంగ మౌనిక (పప్పి) పుట్టినరోజు సంధర్భంగా పెంబర్తి బర్త్ డే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు కానుకగా మొక్కను అందించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా రాజు మాట్లాడుతూ 2019 నుండి బర్త్ డే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో పలువురి పుట్టినరోజు సంధర్భంగా కొన్ని వందల మొక్కలు నాటడం జరిగిందన్నారు. అవి ఇప్పుడు వృక్షాలుగా కూడా మారాయని, మారుతున్న జీవన శైలికి అనువుగా ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున వృధా ఖర్చులు చేయకుండా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని కోరారు. అదే విధంగా మంగ మౌనిక తన ప్రతి పుట్టినరోజు సంధర్భంగా ఒక మొక్కను నాటుతున్న సందర్భంగా ఫౌండేషన్ తరపున అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బండ మల్లిఖార్జున్, మంగ పర్శరాములు, అలివేలు, బీరమ్మ, అండాలు, మింటు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి

## వోడితల ప్రణవ్ సంతాపం

గాయపడ్డ వారికి మెరుగైన వైద్య అందించాలి.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా గాయపడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని హుజరాబాద్ ఆసుపత్రి వైద్యులకు సూచించారు. హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామం నుండి కొత్తగట్టు గ్రామంలో గల మత్స్య గిరింద్ర స్వామి దేవాలయానికి ఉదయం నాలుగున్నర గంటల సమయంలో వెళ్తుండగా సింగపూర్ గ్రామం వద్ద ఆటోను లారీ ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా ఆరుగురికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సంఘటనలను తెలుసుకున్న వోడితల ప్రణవ్ మృతిచెందిన తాడూరి రాజమౌళి కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేయడంతో పాటు గాయపడిన బాధితులకు అత్యవసరమైన చికిత్స అందించాలని కోరారు. వివాహానికి వెళ్తున్న సమయంలో ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు.

### తెలంగాణ జన సమితి పార్టీ సభ్యత్వం నమోదు

## కార్యక్రమం విజయంతం చేయండి.



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి గోపగాని శంకరరావు
ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం ప్రతినిధి



తెలంగాణ జన సమితి పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం విజయంతం చేయాలని టీ జె ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి గోపగాని శంకరరావు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో టీజెఎస్ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి గొపగాని శంకర్రావు నివాసంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ సెప్టెంబర్ 30 న జరిగే రాష్ట్ర పార్టీ ప్లీనరీ జిల్లా పార్టీ ప్లినరి లోపు సభ్యత్వ నమోదు గ్రామ మండల శాఖ పూర్తి చేయాలని అన్నారు. టీజెఎస్ పార్టీ నిర్మాణానికి నిర్మాణానికై ఖమ్మం జిల్లా పార్టీ కోఆర్డినేటర్ గా షేక్ సర్దార్ ని నియమించారు. మరియు నియోజకవర్గాలకి కో-ఆర్డినేటర్ లను నియమించారు. ఖమ్మం నియోజకవర్గం కోర్డినేటర్లు గా బెల్లంకొండ నాగేశ్వరరావు - జంగిపల్లి రవి వైరా నియోజకవర్గం కోర్డినేటర్ గా బట్టు రాజేందర్ నాయక్ మధిర ఇంచార్జి గా సర్దార్ హుస్సేన్ పాలేరు నియోజకవర్గం కో-ఆర్డినేటర్లు గా దుర్గేష్ -ఖాసీం సత్తుపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ గా వడ్డెబోయిన బాబు లను నియమించారు. తెలంగాణ జన సమితి జిల్లా కో-ఆర్డినేటర్ గా సర్దార్ హుస్సేన్తెలంగాణ జన సమితి జిల్లా కో-ఆర్డినేటర్ గా మధిరకు చెందిన షేక్ సర్దార్ హుస్సేన్ ని నియమించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జన సమితి పార్టీ ప్రతి మండల గ్రామంలో శాఖ లు ఏర్పాటు చేసి పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## నేటి నుంచి మిషన్ భగీరథ కార్మికుల సమ్మె



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో మిషన్ భగీరథ కార్మికులు నేటి నుంచి సమ్మె చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలియజేశారు. గత ఐదు నెలల నుంచి మిషన్ భగీరథ వ్యవస్థను నిర్వహిస్తున్న కాంట్రాక్టర్.. కార్మికులకు జీతాలు ఇవ్వనందున వారు ఈ సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. కార్మికులు సదరు కాంట్రాక్టర్ ని వేతనాల గురించి సంప్రదించగా తనకు 18 నెలల నుంచి సంబంధిత ప్రభుత్వ శాఖ వారు ఎటువంటి బిల్లులు చెల్లించట్లేదని ఇటువంటి పరిస్థితుల్లో ఇప్పుడు కార్మికులకు జీతాలు చెల్లించే పరిస్థితి లేదని వివరణ ఇచ్చారు. దీంతో కార్మికులకు గత్యంతరం లేని పరిస్థితుల్లో విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నట్టు వారు ప్రకటించారు. ఈ సమ్మెకు మండల ప్రజలు సహకరించాలని కార్మికులు కోరారు.

### భక్తులతో కిటికీటలాడిన శ్రీ సహకారా ఆంజనేయ

## స్వామి దేవాలయం.



చివరి శ్రావణ శనివారం కావడంతో వందలాది సంఖ్యలో హాజరైన భక్తులు.
అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొడకంచి బ్రదర్స్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 31 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టుముక్కల గ్రామ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మోసం చివరి శనివారం, మరియు శని త్రయోదశి కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకుని, సత్యనారాయణ స్వామి వ్రతాలు, హెూమాలు, స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఆలయ ఫౌండర్ ఆంజనేయ శర్మ, పూజారుల ఆధ్వర్యంలో, వైభవపీతంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. శ్రావణమాసం పురస్కరించుకొని ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని శివంపేట గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు కొడకంచే సత్య గౌడ్ జ్ఞాపకార్థం, వారి సతీమణి కొడకంచి బాలమణి వారి కుమారులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, నరసింహ గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను చేయడం జరిగింది.

## కడారి సతీష్ తండ్రి దశదినకర్మకు హాజరైన బి ఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు భాష బోయిన ఉప్పలయ్య

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఈరోజు మంగమ్మ గూడెం ఆర్ ఓ అడ్డగూడూరు లో కూరెళ్ళలో మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీ కడారి సతీష్ తండ్రి దశదినకర్మ కు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ తాజా మాజీ సర్పంచ్ శ్రీ భాష బోయిన ఉప్పలయ్య, బిఆర్ఎస్ పార్టీ కూరెళ్ళ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీ ఎరుకల స్వామి గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీ గడ్డం అశోక్ యువజన విభాగం మండల కార్యదర్శి శ్రీ నిమ్మనగోటి గణేష్, బిఆర్ఎస్వి మండల కార్యదర్శి శ్రీ కూరేళ్ల మణికుమార్, ఉపాధ్యాయులు శ్రీ నాతి మల్లేష్ గౌడ్, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సుల్లో పురుష ప్రయాణికులు తగ్గుముఖం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్టీసీ బస్సు ప్రయాణం బెంబేలెత్తిస్తోంది. బస్సుల్లో పయనించేందుకు పురుష ప్రయాణికులు వెనకడుగు వేస్తున్నారు.'మహాలక్ష్మి పథకం' రాకతో మహిళ ప్రయాణికుల సంఖ్య గణనీ యంగా పెరిగింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులు మహిళలతో కళకళలాడుతున్నాయి. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో బస్సుల్లో ప్రయాణం దాదాపు అసాధ్యంగా మారింది. దీంతో పురుష ప్రయాణికుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఒకప్పుడు బస్సుల్లో మూడొంతుల మగ ప్రయాణి కులతో కనిపించే రద్దీ ఇప్పు డు మహిళలతో నిండుగా పరుగులు తీస్తోంది. మహిళ లకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడంతో ఆర్టీసీకి ఆదాయం పెరిగింది. కానీ ప్రభుత్వం రీయింబర్స్ రూపంలో చెల్లిస్తుండడంతో నగదు రూపంలో వచ్చే ఆదాయం భారీగా పడిపోయింది. దీంతో టికెట్ కొనుగోలు చేసి ప్రయాణించే మగ ప్రయాణి కుల సంఖ్యను పెంచుకొనేం దుకు ఆర్టీసీ వినూత్న పం దాలో ముందుకు వెళ్తుంది. ప్రతి డిపోలో రోజుకు రూ. లక్ష అదనపు ఆదాయమే లక్ష్యంగా కండక్టర్లు, డ్రైవర్ల కు టార్గెట్ ఇచ్చింది.



# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి ఆర్థిక సాయం.

అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 31:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, బిక్య తాండకు చెందిన ధనవత్ కూన్య నాయక్ కిడ్నీ వ్యాధి సమస్యతో బాధపడుతున్న విషయాన్ని, తాండవాసులు ద్వారా తెలుసుకొని,అతనికి పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా,అతనికి చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం 8000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ ,సురేష్ ,లాలూ , కిషన్ ,బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతా రామ స్వామి అనుగ్రహం పొందాలి



ప్రజా గొంతుక ఆగస్టు 31 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దైవచింతనతో మానసిక ప్రశాంతత ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

ప్రతి ఒక్కరు సీతా రామ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం నేరడుగొమ్ము మండలం పెర్వల గ్రామంలో సీతారామ స్వామి దేవాలయం ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ......దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ ముక్కమల్ల బల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ అరెకంటి ముత్యాలమ్మ రాములు, మాజీ సర్పంచ్ బషీర్, పేర్వల వెంకటయ్య, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

## శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో నూతన

# కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజా గొంతుక ఆగస్టు 31 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో ఈరోజు తేదీ. 31 8 24 శనివారం రోజున దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివానంద స్వామి, శ్రీ రామ దూత ఆశ్రమం, ఆమనగల్ స్వామి వారి దివ్య మంగళ ఆశీస్సులచే ప్రమాణ స్వీకారం నిర్వహించబడినది ప్రమాణ స్వీకారం లో అధ్యక్షులు వనం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి మస్న మణిదీప్, కోశాధికారి చేరుపెల్లి ఎల్లయ్య ఉపాధ్యక్షులు గాజుల రాజేష్, మస్న యాదగిరి, సిరందాసు శ్రీనివాసులు, చిలువేరు స్వామి నందీశ్వర్, సహాయ కార్యదర్శులు వింజమూరు చంద్రమౌళి, గాజుల వినయ్ కుమార్, పున్న బావనరుషి, శ్రీమతి గాజుల యాదమ్మ, పగిడిమర్రి శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పున్న శ్రీనివాసులు, కల్చరల్ సెక్రటరీ పగిడిమర్రి నాగరాజు, సభ్యులు వనం యాదయ్య, పున్న గోవర్ధన్, చిలుకూరి వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాసులు, పున్న వెంకటేశ్వర్లు, చిలుకూరి శశి, పగిడిమర్రి శివ, పగిడిమర్రి సతీష్, దాసపత్రి జగదీశ్వర్, ఏషాల పాండరయ్య, చిలువేరు రాజేష్ లు, ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. మరియు గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, గౌరవ సలహాదారులు శ్రీ గాజుల ఆంజనేయులు, వనం చంద్రమౌళి, పున్న వెంకటేశ్వర్లు, పులిజాల రామచంద్రం, వనం బిక్షమయ్య, పగిడిమర్రి విశ్వం మరియు గీతా సత్సంగా సభ్యులు నీల పాండవయ్య, పానుగంటి మల్లయ్య, మహిళలు పాల్గొన్నారు



## డిండి ఆయకట్టు పరిధిలోని పంటలకు పూర్తి స్థాయిలో నీరు అందిస్తాం - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



ప్రజా గొంతుక ఆగస్టు 31 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

డిండి ప్రాజెక్టు కింద సాగవుతున్న పంటలకు ప్రతి ఎకరానికి పంట కాలం పూర్తయ్యే వరకు సాగునీటిని అందిస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. డిండి ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (%ఖూ×%)ద్వారా డిండి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నింపి పంటలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు నీటి పారుదల శాఖ మంత్రివర్యులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ జ్యోతి



భువనగిరి. ఆగస్టు 31 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన వలిగొండ గ్రామపంచాయతీ వాటర్ మెన్ పల్లెర్ల మారయ్య (55) శుక్రవారం రోజున గుండెపోటు రావడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో మృతుని భార్య లక్ష్మమ్మ కు కృష్ణ ఆస్పత్రి డాక్టర్ దాసరి జ్యోతి వారి కుటుంబానికి 10000.పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు మారయ్య యొక్క మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# హైడ్రా వ్యవస్థను జిల్లాలో కూడా ఏర్పాటు చేయాలి



సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ..
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

హైడ్రా పై సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ రాసిన హుజురాబాద్ నియోజకవర్గ జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా వ్యవస్థ,దాని పనితీరు మీద ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి తెలంగాణ రాష్ట్ర హుజూరాబాద్ నియోజకవర్గ. జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు .సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ రాసారు.హైడ్రా పై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని.చెరువులు,కుంటలు కాపాడుకోవడానికి హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలో కూడ ఏర్పాటు చేయాలని ప్రజల నుండి వస్తున్న డిమాండ్ ను లేఖ ద్వారా తెలపడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థికసహాయం అందించిన

# కాంగ్రెస్ నాయకులు




ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు (ఎం) మండల కేంద్రానికి చెందిన రాచమల్ల నారాయణ కుమారుడు శ్రీను ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది. ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఈ రోజు వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహ చారీ,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గుండెగాని ఐలయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలరాం,తొండల అనిల్ తదితరులు పాల్గొన్నారు...

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు

# రామావత్ రవీంద్ర కుమార్



ప్రజా గొంతుక ఆగస్టు 31 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దేవరకొండ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పులిజాల జానీ కుమారుడి పుట్టిన రోజు వేడుకలలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట ముక్కమల్ల బాలయ్య, అరెకంటి రాములు, వేముల రాజు,గాజుల రాజేష్,బోడ్డుపల్లి కృష్ణ, పగిడిమర్రి నాగరాజు,సతీష్,తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాతావరణ శాఖ సమాచారం ప్రకారం 31-08-24 శనివారం నుండి బుధవారం04- 09 -24 వరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పట్టణ పంచాయతీ మరియు గ్రామ పరిధి లోని. ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, సుదూర ప్రాంత ప్రయాణాలు చేయరాదని, ప్రజలు ప్రయాణించే మార్గంలో వాగులు వంకలు దాటరాదని, గ్రామీణ ప్రాంతంలోని మట్టి గోడల ఇల్లు, పాకలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.జిల్లా అధికారులందరూ సమైక్యంగా పనిచేసే ఎటువంటి నష్టం కలగకుండా తమ వంతు బాధ్యతలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు. ఇందుకోసం ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ తో పాటు 24 గంటలు పర్యవేక్షణ నిమిత్తం సిబ్బందిని విధులు కేటాయించారు. కలెక్టరేట్ కార్యాలయంలో 08744-241950 నెంబర్ అందుబాటులో ఉంటుందని, నిరంతరం సమాచార నిమిత్తం 18 మంది సిబ్బందిని కేటాయించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సిబ్బంది శనివారం సాయంత్రం నుంచి నాలుగో తేదీ సాయంత్రం వరకు నిరంతరం అందుబాటులో సేవలందిస్తారని తెలిపారు.



## మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



ప్రజా గొంతుక్ష న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 17,వ వార్డులో నూతనంగా ఆరోగ్య ఫార్మసీ మెడికల్ షాప్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, స్థానిక కౌన్సిలర్ గోపగాని లక్ష్మణ్, వ్యాపార వేత్తలు వీసం చంద్రా రెడ్డి, మంద రఘునాథ్ రెడ్డి, బస్వారెడ్డి సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోషక మాసం మహొత్సవం పై



అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 31:

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని సెక్టార్ పరిధిలో అంగన్వాడి టీచర్లకు శనివారం రోజున బీక్య తండా అంగన్వాడి కేంద్రం లో నెలవారి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు నిర్వహించబడే పోషణ మాస ఉత్సవం గురించి అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది ప్రతిరోజు ప్రతి అంగన్వాడి కేంద్రంలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించడం జరిగింది అనంతరం పోషణ మాసం సందర్భంగా ఏక్ పెడ్ –మాకే నామ్ అనే నినాదంతో భిక్యా తండాలో మొక్కలు నాటడం జరిగింది ఈ. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో జోరుగా సాగుతున్న గంజాయి రవాణా...



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ పరిధి కొత్తపల్లి లో ఎక్సైజ్ అధికారులు చేసిన దాడిలో ఎండి షమీం అనే మహిళ వద్ద 490 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ అధికారులు తెలిపారు సదురు మహిళను ఎక్సైజ్ అధికారులు వివరణ కోరగా ఇట్టి గంజాయిని జమ్మికుంట లో ఎవరికి అమ్ముటలేదని మహారాష్ట్ర బల్లార్షాలకు ఎగుమతి చేసుటకు తనకు కూలీ డబ్బులు ఇస్తారని సమాధానం చెప్పినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఇట్టి మహిళను అదుపులోకి తీసుకొని జమ్మికుంట మండల తహసీల్దారు ముందు హాజరు పరిచి గంజాయిని స్వాధీనం చేసుకొని ఎండి షమీంపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు, ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ ఎం మాధవి లత, ఎస్సై ఎం సౌమ్య, హెడ్ కానిస్టేబుల్ ఎస్ ఐలయ్య, పెద్దన్న, భాస్కర్, మహేష్, పద్మావతి, రేణుక తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదు

ఆర్ఆర్ఆర్ భూసేకరణ వలన అతి ఖరీదైన భూములు,ప్లాట్లు కోల్పోయే ప్రమాదం ఉంది
ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో వెళ్తున్న ఆర్ఆర్ఆర్ రోడ్డు బాధితులకు మార్కెట్కు అనుగుణంగా పరిహారం చెల్లించాలని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కోరారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగిన పాలకవర్గ సమావేశం ఈ మేరకు తీర్మానించినట్టు పేర్కొన్నారు. పట్టణానికి సంబంధించి ఆర్ఆర్ఆర్ భూసేకరణ జరగడం వలన అతి ఖరీదైన భూములు,ప్లాట్లు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం ఇచ్చే పరిహారం ఎంత మాత్రం సరిపోదు అని అన్నారు. ఈ రోడ్డుతో పట్టణం రెండుగా విడిపోయే ప్రమాదం ఉందని సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణంలో మిగతా ప్రాంతాలకి భిన్నంగా 40 కిలోమీటర్ల ప్రతిపాదికంగా కాకుండా 20 కిలోమీటర్ల వద్దని నిర్ణయించినట్లు తెలుస్తుందని దీనిని సరి చేసేలా చూడాలని కోరారు. ఈ మేరకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్టు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి నివేదించాలని సమావేశం కోరినట్టు పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వ హాస్పిటల్ లో డయాలసిస్ బెడ్ లు పెంచే విధంగా వసతి కల్పించుటకు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళుటకు నిర్ణయించనైనది. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ అండ్ వెంకటేశ్వర నాయక్ వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి బండమీది మల్లేష్ ఆలె నాగరాజు కాసర్ల మంజుల కొయ్యడ సైదులు బొడిగే అరుణ పోలోజు శ్రీధర్ బాబు తాడూరి శిరీష సంద గల విజయ ఉబ్బు వరమ్మ గోపగోని లక్ష్మణ్ కామిశెట్టి శైలజ ఎండి బాబా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణం ఎమ్మెల్యే వేముల వీరేశానికి పీడిత వర్గాల సమాజానికి క్షమాపణ చెప్పాలి

ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్( ఎం)




యాదాద్రి భువనగిరి జిల్లా లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై సమీక్ష సమావేశం కోసం ముఖ్య అతిథులు గా విచేస్తున్న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను సమావేశానికి ఆహ్వానించడం కోసం మిగతా ప్రజా ప్రతినిధుల తో పాటు హెలిపాడ్ దగ్గరకు వెళ్తున్న నకిరేకల్ యం ఎల్ ఏ మాదిగ జాతీ ముద్దు బిడ్డ వేముల వీరేశాన్ని వెళ్లనివ్వకుండా ప్రోటోకాల్ విస్మరించి పోలీస్ అధికారులు అడ్డుకోవడం విచారకరం. ఈ సంఘటన యావత్ మాదిగ, దళిత, పీడిత వర్గాల సమాజాన్ని కలచి వేసింది. ఒక నియోజకవర్గానికి రాజ్యాంగ బద్దంగా ప్రజల ఓట్ల తో ఎన్నికైన శాసన సభ్యుడి నే ప్రోటోకాల్ పాటించకుండా అడ్డుకోవడం తో సాధారణ సగటు సమాజానికి అధికారులు ఎలాంటి సందేశం ఇస్తున్నారని, ఇది పీడిత వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అని ఈ సంఘటన ను తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే యం ఎల్ ఏ వేముల వీరేశం కు పీడిత వర్గాల సమాజానికి క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు – యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. శాసన సభ్యులు ప్రోటోకాల్ పరిధి లో వస్తారని మరి యం ఎల్ ఏ వీరేశం పేరు ప్రోటోకాల్ జాభితాలో చేర్చలేదా? చేర్చకుంటే ప్రోటోకాల్ జాభితా రూపొందించిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేదా ప్రోటోకాల్ జాభితాలో యం ఎల్ ఏ వీరేశం పేరు చేర్చినా కూడా భద్రత కల్పిస్తున్న పోలీస్ అధికారులు ఉద్దేశ్య పూర్వకంగా అడ్డుకుంటే ఆ అడ్డుకున్న పోలీస్ అధికారులపై విచారణ జరిపి సంఘటన కు కారకులేవరో తేల్చి వారిపై ఉన్నత స్థాయి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి అని భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి అన్నారు. లేకుంటే దీనిపై పీడిత వర్గాల సమాజాన్ని ఏకం చేసి ఉద్యమాలు చెపడుతామని అన్నారు.

# ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ఐద్వా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్మగూడెం: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలనే ప్రధాన డిమాండ్ తో సెప్టెంబర్ నెలలో కొత్తగూడెంలో జరగబోయే ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వాజ్ జిల్లా కార్యదర్శి ఎం. జ్యోతి పిలుపునిచ్చారు. శనివారం దుమ్ముగూడెం మండలం ములకపాడు యలమంచి సీతారామయ్య భవన్లో ఐద్వా మండల అధ్యక్షురాలు సోయం సుశీల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో రోజురోజుకీ మహిళల పైన చిన్న పిల్లల నుండి మొదలుకొని ఆరవై సంవత్సరాల ముసలోళ్ళను కూడా వదలకుండా అత్యాచారాలకు పాల్పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదని, దోషులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రతి మండలంలో మహిళా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులుకు ఏ విధంగా అయితే రైతు రుణమాఫీలు చేశారో డ్వాక్రా మహిళలు తీసుకున్న అప్పులు రుణమాఫీ చేయాలని , వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇంటి స్థలాలు లేని కుటుంబాలకు ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నుంచి ఇవ్వాలని, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీలు అమలు కావట్లేదని, వెంటనే అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని లేదంటే రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరిక చేశారు. కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షురాలు డి. సీతామాలక్ష్మి, జిల్లా నాయకురాలు ఎన్. లీలావతి, జిల్లా కమిటీ సభ్యు మాజీ సర్పంచ్ మీడియం జయ, పూనెం కనకదుర్గ, సోయం నాగమణి, కల్లూరి దేవి, సోయం పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు మోటే సత్తయ్య ను సన్మానించిన పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు మోటే సత్తయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా పి.ఆర్.టి.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తంగడపల్లి పాఠశాలకు విచ్చేసి సత్తయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తయ్య 41 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేశారని నిబద్ధత కలిగిన మంచి క్రమశిక్షణ కలిగిన పి.ఆర్.టి.యు టీఎస్ జిల్లా అధ్యక్షులు అని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తయారు చేసి తీర్చి దిద్దినారు. ఉపాధ్యాయ లోకానికి మార్గదర్శకులని ఆదర్శ ఉపాధ్యాయుడని కొనియాడారు. పాఠశాల అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాల కోసం దాతల నుండి అనేక విరాళాలు సేకరించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడ్డారని చెప్పారు. ఎమ్మెల్సీ పూల రవీందర్ మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ సంఘంలో సాధారణ సభ్యుల నుండి జిల్లా అధ్యక్షునిగా క్రమశిక్షణ సంఘం చైర్మన్ గా ప్రస్తుతం జిల్లా గౌరవ అధ్యక్షునిగా కొనసాగుతూ సంఘాన్ని జిల్లాలో ఉన్నత స్థాయికి తీసుకురావడంలో వీరి కృషి ఎంతో ఉన్నదనీ, జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల స్పందిస్తూ అధికారులతో పరిష్కరించేవారు. ఈ కార్యక్రమంలో స్థానిక సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సత్తయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ ప్రాంత విద్యాభివృద్ధి కొరకు ఎనలేని కృషి నూతన పాఠశాల ఏర్పాటు కోసం విద్యార్థుల సౌకర్యాల కోసం ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు ఈ ప్రాంతంలో అనేక సామాజిక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించి విద్యావేత్తగా పేరు గడించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం డి భార్గవి రాష్ట్ర పిఆర్టియు పత్రికా సంపాదకులు ఇన్నారెడ్డి జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రావు నల్లగొండ మాజీ అధ్యక్షులు కే నరసింహ రెడ్డి పిఈటి ల రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమూర్తి సురేందర్ రెడ్డి చలపతి రెడ్డి విజయనంద్ అమరేందర్ రెడ్డి వలిగొండ నారాయణపురం తుర్కపల్లి మండలాల ఉపాధ్యాయులు సత్తయ్యను ఘనంగా సన్మానించారు. మరియు కే మాధవరెడ్డి యాదయ్య మేడి బిక్కు కే వెంకటయ్య సురేందర్ రెడ్డి ఆయాజ్ సోమ్లా ఏ వెంకటేశం డివి రావు లింగయ్య రమాదేవి మంగ ప్రతిమ పద్మ మహేశ్వరి కిరణ్ శ్రీను యాదయ్య సరళ తదితరులు పాల్గొన్నారు

# ఎఫ్ఎల్ఎన్లో జిల్లాను అగ్ర బాగాన నిలపాలి.



ప్రజా గొంతుక న్యూస్/కాల్వ శ్రీరాంపూర్

సమగ్ర శిక్ష జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డా.పి.ఎం షైక్

టీచర్లు అంకితభావంతో పనిచేయాలని అన్నారు.



ఫౌండెషనల్ లిటరసీ న్యూమారసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పగడ్బందీగా అమలు చేస్తూ పెద్దపల్లి జిల్లాను అగ్ర భాగాన నిలపాలని సమగ్ర శిక్ష జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డా.పి.ఎం షైక్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో శనివారం స్కూల్ కాంప్లెక్స్ శిక్షణా చివరి రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.పిఎం షైక్ మాట్లాడుతూ... సామర్థ్యాల ఆధారంగా, సరైన టీఎల్ఎంతో కృత్యాధార బోధన చేయడం వల్ల పిల్లల్లో అభ్యసనం వేగవంతం అవుతుందన్నారు. పిల్లలు నిర్దేశించిన అంశాలను శాశ్వతంగా గుర్తుంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లల్లో సమయస్ఫూర్తితో పాటు జీవన గమనంలో సమస్యలు ఉత్పన్నమైనప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో, ఎలా పరిష్కరించుకోవాలి అనే సామర్థ్యాలు పెంపొందుతాయన్నారు. ఎఫ్ఎల్ఎన్, న్యాస్ కార్యక్రమాల విజయవంతానికి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని ఆయన కోరారు. స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో పగడ్బందీగా అమలు చేసినప్పుడు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఎన్ఓ మహేష్, కాల్వశ్రీరాంపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం నరెడ్ల సునీత, రిసోర్స్ పర్సన్లు పి.సదయ్య, జి. మల్లికార్జున్, ఈర్ల సమ్మయ్య, మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సీఆర్పీ కుంట కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న రక్తదాత జాలిగామ సూర్య మోహన్.



మూడు నెలలకు ఒకసారి రక్తదానం మరియు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ప్లేట్ లెట్స్ అందజేత.

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...కామారెడ్డి. ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ ఆగస్టు. 31.24.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న రజిత (23) కు అత్యవసరంగా బి పాజిటివ్ ప్లేట్ లెట్స్ అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త జాలిగామ సూర్య మోహన్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో ప్లేట్ లెట్స్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాత జాలిగామ సూర్య మోహన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన ప్లేట్ లెట్స్ ను అందజేస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారని,ప్రస్తుత సమాజంలో కుటుంబ సభ్యులే రక్తదానానికి ముందుకు రావడం లేదని, అలాంటిది ఏ సంబంధం లేకపోయినా తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న సూర్య మోహన్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న లు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహా ఉపాధ్యక్షుడు జమీల్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,కిరణ్, గంప ప్రసాద్,సలహాదారులు రమణ లు పాల్గొనడం జరిగింది.

# సాయి జీనియస్ హై స్కూల్లో రెడ్ డే వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ రెడ్ డే పురస్కరించుకుని రెడ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సాయి జీనియస్ కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ రెడ్ కలర్ లో ఉండే పండ్లు ఆపిల్, దానిమ్మ, చెర్రీ, స్ట్రాబెరీ మరియు కూరగాయలు టమాటా, బీట్ రూట్ లలో లభించు విటమిన్స్,మినరల్, ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్ గురించి తెలియజేశారు. ప్రతి దినము ఏదైనా ఒక పండును తప్పకుండా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు . సీజనల్ గా లభించే పళ్ళు చౌక గాను లభించి అనేక విటమిన్లు పోషకాలు అందిస్తాయని తెలుపారు . పువ్వులు గులాబీ , మందార, ఎర్ర రంగులు ఉండే పోస్ట్ బాక్స్,ఫైర్ ఇంజన్ వాటి యొక్క ప్రాముఖ్యత ప్రజలకు జరిగే ఉపయోగాల గురించి తెలియజేశారు. దీనిలో భాగంగా పిల్లలు సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ చౌకి రమేష్ ప్రిన్సిపల్ చౌకి సుధా మరియుఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బఫర్ జోన్ లో ఉన్న పౌల్ట్రీ ఫారం పై చర్యలు

# తీసుకోవాలని ఆర్డీవో కి వినతిపత్రం

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన యెకీన్ పూర్ 6వ వార్డ్ కు చెందిన గ్రామస్తులు యెకీన్ పూర్ లోని స్తంభాల చెరువులో (ఎఫ్టిఎల్) బాపర్ జోన్ లో పౌల్ట్రీ ఫార్మ్ నిర్మించారని, అలాగే ఆట్టి పౌల్ట్రీ ఫార్మ్ వ్యర్థలు చెరువులో కలుస్తున్నాయని, ఆలా చెరువులో కలవడం ద్వారా అందులోని నీరు కలుసితం అవుతుందని,తద్వారా చెరువును కాపాడాలని అట్టి పౌల్ట్రీ ఫార్మ్ పై చర్యలు తీసుకోవాలని, ఆర్డిఓ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మ్యాదరి లక్ష్మణ్,కాశిరెడ్డి వెంకటరెడ్డి,ఉరుమడ్ల వెంకటి, కల్లెం శంకర్ రెడ్డి, సంపతి మల్లేశం, జాగిలం భాస్కర్, పొన్నం రమేష్ అలాగే తదితర గ్రామస్తులు ఉన్నారు.

# యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటుపై.. మయూరి రాంప్రసాద్ గౌడ్ హర్షం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడం హర్షనీయమని మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ అన్నారు.శనివారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీటీడీ అనుసరించిన తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ద్వారా స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయడం ద్వారా యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల బదిలీలతో నిరాశలో క్లాట్ పరీక్ష విద్యార్థులు

ప్రస్తుత ఉపాధ్యాయులనే కొనసాగించాలని సంరక్షకుల డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల కారణంగా విద్యార్థులు వారి సంరక్షకులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. క్లాట్ (కామన్ లా ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షకు సిద్ధం అవుతున్న విద్యార్థులు క్లాట్ పరీక్ష ద్వారా దేశంలోని 24 విశ్వవిద్యాలయాలలో ప్రవేశం పొందుతారు. ఆయా విశ్వవిద్యాలయాలలో ప్రవేశాల కోసం మాత్రమే ఈ పరీక్షలు నిర్వహించబడతాయి. హైదరాబాద్ లోని బార్కాస్లోని సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ అనే జూనియర్ కళాశాలలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మంచి మార్కులు పొందిన విద్యార్థులు మాత్రమే ఈ జూనియర్ కళాశాలలో అర్హత పొందుతారు. మైనారిటీ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జరుగడం వల్ల క్లాట్ పరీక్ష కోసం లీగల్ రీజనింగ్ బోధించే ఉపాధ్యాయులు బదిలీపై వెళ్ళడంతో వారి స్థానంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయుడు పదోన్నతి పొంది పౌరనీతి శాస్త్రం బోధించే ఉపాధ్యాయులు రావడం జరిగింది. ఇంత వరకు బాగానే ఉంది కానీ ఈ విద్యార్థులకు క్లాట్ పరీక్ష డిసెంబర్ 01,వ తేదిన నిర్ణయించడం జరుగుతుంది. విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా ఈ పరీక్షకు సిద్ధమవుతున్న తరుణంలో దురదృష్టం వల్ల ఈ ఉపాధ్యాయులు బదిలీలు కావడంతో విద్యార్థులకు చాలా ఆటంకాలు ఎదురవుతున్నాయి. విద్యార్థుల సంరక్షకులు ఈ విషయాన్ని గ్రహించి మైనారిటీ విద్యాసంస్థలకు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారిని కలిసి తమ పిల్లల భవిష్యత్తు గురించి ఎదురవుతున్న ఇబ్బందులను తెలియపరచుకుందామనే ఉద్దేశంతో వివిధ ప్రాంతాల నుండి హైదరాబాద్ లోని కార్యాలయానికి వెళ్ళి, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు వేచి చూసినా గానీ సదరు ఉన్నతాధికారి సంరక్షకులకు సమయం కేటాయించకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని డిసెంబర్ ఒకటో తేదీ వరకు ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులనే కొనసాగించినట్లయితే విద్యార్థులు వారి ఆశయాలను సాధించుకునే ఆకాంక్షతో ముందుకు వెళ్తారని సంరక్షకులు కోరుతున్నారు.

# ఎల్లారెడ్డి లో బీజేపీ సభ్యత్వ నమోదు సమావేశం.

కామారెడ్డి /ఎల్లారెడ్డి. ప్రజాగొంతుక. ఆగస్టు 30.24.



ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి చర్చించడం జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు గారు రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్ గారు ఈ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు నర్సింలు.ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,

ఈ కార్యక్రమం ముఖ్య అంశాలు

1) భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోదు ప్రతి గ్రామంలో చేయడం,

2) సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం, అదే రోజు భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు జరపడం

3) స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే గారు, సీనియర్ నాయకులు సాయి రెడ్డి నరసింహారెడ్డి. రాజు,సాయిలు, గణేష్, శ్రీనివాస్, అమర్నాథ్, సాయిలు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు అందజేత



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

మండలంలోని కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామానికి చెందిన వేనేపల్లి నరసింహారావు నగదు పురస్కారాలను అందజేశారు పదవ తరగతిలో మొదటి, రెండవ, మూడవ ర్యాంకులు సాధించిన వారికి 15000, 12500 ,పదివేల రూపాయల నగదును అందజేశారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నోముల యాదగిరి గ్రామ యువకులు రవికుమార్ నాగరాజు రామకృష్ణ మాతంగి కృష్ణ సురేష్ రాజశేఖర్ వేణు ప్రవీణ్ నితిన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కల్లూరు మోడల్ స్కూల్లో సరస్వతి

దేవి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలంలోని కల్లూరు మోడల్ స్కూల్లో శనివారం రోజున సరస్వతి దేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేశారు. కల్లూరు మోడల్ స్కూల్ లో చదివిన పూర్వ విద్యార్థిని కోరుట్ల పట్టణానికి చెందిన శృంగారపు ప్రగతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.మరికొందరి ఉపాధ్యాయులు ,దాతల సహాయంతో గుడి నిర్మాణం జరిగిందని తాజా మాజీ సర్పంచ్ అంజయ్య తెలిపారు.అనంతరం అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు అందరు ఇదే స్ఫూర్తితో బాగా చదువుకొని దేశానికి పేరు తెచ్చే గొప్ప విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నర్సయ్య, ఉపాధ్యాయులు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

భువనగిరి ఆగస్టు 31 ప్రజా గొంతుక ప్రతినిధి



నేడు ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను జయప్రదం చేయాలని మహిళా కమిటీ నాయకురాలు. గంధ మల్ల. మల్లమ్మ అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి ఝార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో కూడా అమలు చేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆమె అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడి కేసులు కాకుండా నష్టపోయిన ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీని వేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# సదశివ నగర్ మండలం లో. టీ జి ఐ ఐ సి. ఇండస్ట్రీ ఏర్పాటు. జిల్లా కలెక్టర్. ఆశీష్

ప్రజాగొంతుక కామారెడ్డి 31 ఆగస్టు 2024

శనివారం సదాశివనగర్ మండలం లింగంపేట టీ జి ఐ ఐ సి.ఇండస్ట్రియల్ పార్కులో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ లతో కలిసి వివేక్ ఆగ్రోస్(బయో) ప్రోడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 675 ఎకరాలలో ఇక్కడ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయడం జరిగిందని పారిశ్రామిక ప్రగతితో సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ నిర్మాణం వలన స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. యువతకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలలో నియమించాలని సూచించారు. శాసనసభ్యులు మదన్మోహన్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల జీవితాలను బాగుపరిచే కార్యక్రమం ఇది అని అన్నారు. లింగంపల్లి జనగామ కారడ్పల్లి తోపాటు పరిసర గ్రామాలలో ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగైతాయని అన్నారు. ఒకరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని 250 నుంచి 300 మందికి ఉద్యోగాలు నేరుగా దొరుకుతదని అన్నారు. చదువుకున్న వారితో పాటు చదువు లేని వారికి కూడా కంపెనీలో లేబర్ ఉద్యోగాలు దొరుకుతాయని ఈ నియోజకవర్గంలో ఇది మొదటి ఫ్యాక్టరీ అని 20 ఎకరాల్లో ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని అన్నారు. దీనిని చూసి ఇతర కంపెనీలో ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపిస్తాయని అన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలు దొరకడంతో పాటు రైతుల ఉత్పత్తులకు గిరాకి పెరుగుతుందని రైతులు దీనికి సపోర్ట్ చేయాలని అన్నారు. తాను గతంలో భూములు ఇచ్చిన రైతుల తరపున సొంతగా 40 లక్షల రూపాయలు ఖర్చు చేసి కోర్టులో రైతులకు మేలు జరిగేలా చూశానని అన్నారు. ఫ్యాక్టరీలో నిర్మాణం వలన ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా లోకల్ గానే గౌరవంగా తలెత్తి బతికేలా ఉపాధి పొందవచ్చు అని అన్నారు జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో కూడా ఎంప్లాయిమెంట్ కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యమని దాని ప్రకారం ఇక్కడ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసిన వివేక్ ఆగ్రోస్ కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు. గాంధారి ప్రాంతం కాశ్మీర్ లాగా అందంగా కనబడుతుందని అన్నారు. జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న ఈ ప్రాంతం పరిశ్రమల ఏర్పాటుకు మరొక రెండు, మూడు వేల ఎకరాల భూములను సేకరిస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా చాలా అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు.





## వినికిడి(చెవుడును) లోపానికి అద్భుతమైన ఆయుర్వేద చిట్కా

ప్రజాగొంతుక న్యూస్.కామారెడ్డి టౌన్.ఆగస్టు 30.24




చెవుడును నివారించడంలో "కుప్పింటాకు" మనకు చాలా దోహదపడుతుంది. కుప్పింటాకు మొక్క ఆకులను, వెల్లుల్లి రెబ్బలను, మిరియాలను కలిపి మెత్తగా నూరాలి. తరువాత ఈ మిశ్రమాన్ని నువ్వుల నూనెలో వేసి వేడి చేయాలి. తరువాత ఈ నూనెను వడకట్టి నిల్వ చేసుకోవాలి. ఇలా తయారు చేసుకున్న నూనెను రోజూ 2 నుండి 3 చుక్కల మోతాదులో వారం రోజుల పాటు చెవిలో వేసుకోవడం వల్ల చెవుడు సమస్య తగ్గుతుంది. అదే విధంగా ఇలా తయారు చేసుకున్న నూనెను రాత్రి పడుకునే ముందుగ ముక్కులో వేసి పడుకోవాలి.

మీ ఆయుర్వేద వైద్యులు,
డాక్టర్. శివ శంకర్
8978621320

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ యాదగిరిగుట్ట



టిటిడి తరహాలో యదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.శనివారం రోజు యదగిరిగుట్ట లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ టిటిడి తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. టిటిడి అనుసరించిన తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ద్వారా స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయడం ద్వారా యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అదృష్టంగా బావిస్తున్నామన్నారు. దీంతోపాటు యాదగిరిగుట్ట ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులు చాలా వరకు అర్థవంతరంగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని,ఇప్పటి వరకు జరిగిన పనులపై నివేదికను అందించాలని ఆదేశించడం శుభ పరిణామం అన్నారు. టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి ఆలేరు నియోజకవర్గం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టూరిజం లో భాగంగా యాదగిరిగుట్టలో అన్ని సౌకర్యాలు, అహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి కృషి చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖ నాయకత్వంలో ఇప్పటికీ పూర్వ వైభవం కోసం అనేక అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు

## జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

కలెక్టర్ కార్యాలయంలో,
ఐటిడిఏ ఏటూరు నాగారంలోకంట్రోల్ రూం ఏర్పాటు.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 31: జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తునందున ప్రయాణాలు చేయవద్దని, వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నె%శీ%. 6309842395. 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.జిల్లాలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1న అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వీటి వల్ల పెద్ద ఎత్తున వరదలు వచ్చే ప్రమాదం ఉందని , దీనిని గమనించి ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని అన్నారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్ర మత్తంగా ఉండాలని, ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ మైంటైన్ చేయాలని, రోడ్ల పై వరద నీటిని ఎప్పటికప్పుడు స్థానిక సంస్థ సిబ్బంది క్లియర్ చేయాలని, విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా ఎప్పటి కప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి, చెరువు కట్టలు మొదలవు వాటిని అధికారులు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అతి భారీ వర్షాలను నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రంగానికి సంపూర్ణంగా సహకరించాలని, 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ. డబ్ల్యు. యస్ రిజర్వేషన్లు బడుగుల కు శాపం.

ప్రజాగొంతుక మాచారెడ్డి ఆగస్టు 31.24.

"ఈ. డబ్ల్యు. యస్" అంటే, ఉన్నత కులాల్లో ఆర్థిక వెనుకబాటు ఆధారంగా విద్య, ఉద్యోగాలలో ఇచ్చే రిజర్వేషన్లు. వీరికి మొత్తం ఉద్యోగాలల్లో 10 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారు. సమాజంలో 5 శాతం ఉన్న వారికి 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దుర్మార్గం. దీనివల్ల బీసీ, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారు. ఎస్సి, ఎస్టీ లకు వారి జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు ఉండగా, సమాజంలో 52 శాతం పైగా ఉన్న బీసీ లకు 26 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయి.

ఉదాహరణకు "ఈ. డబ్ల్యు. యస్" రిజర్వేషన్ పొందిన మహిళా అభ్యర్థి ,ఎస్సి మహిళ అభ్యర్థి కన్నా తక్కువ మార్కులు తెచ్చుకున్నా ఉద్యోగం పొందుతుంది. ఇది ఇటీవల తెలంగాణా పోలీస్ ఉద్యోగ నియామక పరీక్ష లలో, గురుకుల ఉద్యోగ పరీక్ష లలో ఇది నిరూపితమైంది. "ఈ. డబ్ల్యు. యస్" వారికి రిజర్వేషన్లు ఇవ్వటం వల్ల మెరిట్ తెచ్చుకున్న ఎస్సి, ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఓపెన్ కేటగిరీ లలో అవకాశాలు కోల్పోతున్నారు. వీరు మెరిట్ తో ఓపెన్ కేటగిరీ లో ఉద్యోగం పొందినప్పుడే, ఇదే కేటగిరీ లోని కింది అభ్యర్థులకు వారి కేటగిరీ లో ఉద్యోగం దక్కుతుంది . కానీ "ఈ. డబ్ల్యు. యస్" విధానం వల్ల ఓపెన్ కేటగిరీ లో సెలెక్ట్ కావలసిన ఎస్సి, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ అభ్యర్థులు కిందికి దిగి వారి రిజర్వేషన్ కేటగిరీ లోకి వెళ్ళవలసి వస్తుంది, ఫలితంగా కొంచం తక్కువ మార్కులు వచ్చి బోర్డర్ లో సెలెక్ట్ కావలసిన రిజర్వుడ్ కేటగిరి అభ్యర్థులు ఉద్యోగం పొందలేకపోతున్నారు. "ఈ. డబ్ల్యు. యస్" రిజర్వేషన్లు రద్దుచేయకపోతే భవిష్యత్ లో అత్యున్నత ఉద్యోగాలల్లో వెనుకబడిన కులాల వారు ఉండరు, ఆ ఉద్యోగాలలో సింహభాగం అగ్రకులాలవారే దక్కించుకుంటారు. పాలకులంతా అగ్రకులాల వారే కావడంతో ,ఈ రిజర్వేషన్ లపై ఏమి మాట్లాడటంలేదు. న్యాయస్థానాలలో కూడా అడ్డు లేకుండా ఉత్తర్వులు కూడా పొందారు. బడుగు, బలహీన కులాలకు చెందిన నాయకులు, మేధావులు ఈ రిజర్వేషన్ లకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా బీసీ నాయకులు ఉద్యమించాలి. ఎస్సి, ఎస్టీ లకు, వారి జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు ఉన్నాయి, అగ్రకులాల వారికి "ఈ. డబ్ల్యు. యస్" రూపంలో వారి జనాభాకు మించి రిజర్వేషన్లు ఉన్నాయి, కానీ బీసీ లకు మాత్రంవారి జనాభాలో సగం రిజర్వేషన్లు మాత్రమే ఉన్నాయి. దీనివల్ల భవిష్యత్తు లో విద్యా, ఉద్యోగాలలో బీసీ పిల్లలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలి, బీసీ కులగణన జరగాలి, అప్పుడే అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి "ఈ. డబ్ల్యు. యస్" రిజర్వేషన్లు రద్దుచేస్థాయి. చట్ట సభలలో అగ్ర కులాలు వున్నంత కాలం బీసీలకు న్యాయం ఏ రంగంలో కూడా జరగదు

కాబట్టి అగ్ర కులాల వారిని చట్ట సభలకు పంపే ఓటును అగ్రకులాలకు వేయకుండా నిరాకరించాలి,అప్పుడు మాత్రమే బీసీ లకు న్యాయం జరుగుతుంది

దండ బోయిన రాజేందర్ యాదవ్
సామాజిక కార్యకర్త

## డిండి ఆయకట్టు పంటలకు పూర్తి స్థాయిలో నీరు అందిస్తాం

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:



డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతుల పంటలకు ప్రతి ఎకరానికి పంట కాలం పూర్తయ్యే వరకు సాగునీటిని అందిస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.డిండి ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి,కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కే ఎల్ ఐ ద్వారా డిండి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నింపి రైతులు వేసిన పంటలను ఎండిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి నీటి పారుదల శాఖ మంత్రివర్యులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## నవీన్ గుప్త సహకారం తో పాఠశాల భవనం మరమత్తులు.

పరిశీలించిన శివంపేట మండల ఎంఈఓ బుచ్యా నాయక్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 31 :



మెదక్ జిల్లా.శివంపేట గ్రామములో మధ్యలో నిలిచిపోయిన ప్రభుత్వ పాఠశాలను విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త తన స్వంత డబ్బులతో పూర్తి చేస్తున్న విషయం తెలుసుకున్న శివంపేట మండల విద్యాధికారి బుచ్య నాయక్ నవీన్ గుప్త తో కలసి పాఠశాలని సందర్శించి నవీన్ గుప్త చేస్తున్న సేవని కొనియాడటం జరిగింది . రాజకీయ నాయకులు తమ ఓట్ల కోసం ఎన్నో సేవలు చేస్తారు కానీ పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచన చేసే నాయకుడు నవీన్ గుప్త అని అభినందించారు. ఈ కార్యక్రమం లో వారాల గణేష్, మండల ఎక్స్ కో ఆప్షన్ సభ్యులు దావూద్ ,బీచ్కుందు అంజయ్య,దేవన బోయిన కృష్ణ,బిజిలిపురం సత్తయ్య, కమలయ్య గారి వెంకటేష్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, రాజా గౌడ్, శివరామగౌడ్ , సోనూ, వజ్జ శ్రీను, బాసంపల్లి ప్రబలింగం గౌడ్,మల్లేష్ యాదవ్, మధు , అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ గుప్త సహకారం తో పాఠశాల భవనం మరమత్తులు.

పరిశీలించిన శివంపేట మండల ఎంఈఓ బుచ్చా నాయక్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 31 :



మెదక్ జిల్లా.శివంపేట గ్రామములో మధ్యలో నిలిచిపోయిన ప్రభుత్వ పాఠశాలను విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త తన స్వంత డబ్బులతో పూర్తి చేస్తున్న విషయం తెలుసుకున్న శివంపేట మండల విద్యాధికారి బుచ్య నాయక్ నవీన్ గుప్త తో కలసి పాఠశాలని సందర్శించి నవీన్ గుప్త చేస్తున్న సేవని కొనియాడటం జరిగింది . రాజకీయ నాయకులు తమ ఓట్ల కోసం ఎన్నో సేవలు చేస్తారు కానీ పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచన చేసే నాయకుడు నవీన్ గుప్త అని అభినందించారు. ఈ కార్యక్రమం లో వారాల గణేష్, మండల ఎక్స్ కో ఆప్షన్ సభ్యులు దావూద్ ,బీచ్కుందు అంజయ్య,దేవన బోయిన కృష్ణ,బిజిలిపురం సత్తయ్య, కమలయ్య గారి వెంకటేష్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, రాజా గౌడ్, శివరామగౌడ్ , సోనూ, వజ్జ శ్రీను, బాసంపల్లి ప్రబలింగం గౌడ్,మల్లేష్ యాదవ్, మధు , అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పి ఆర్ టి యు టి ఎస్ తోనే సాధ్యం.

## పి ఆర్టి యు టీఎస్, రాష్ట్ర అధ్యక్షులు, పింగిలి శ్రీపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 31:రాష్ట్రం లోని ప్రతీ ఉపాధ్యాయుడి సమస్య పరిష్కారానికై పి ఆర్ టి యు సంఘం ముందుండి పని చేస్తుందని పి ఆర్ టి యు టి ఎస్ ,రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీ పాల్ రెడ్డి అన్నారు. ములుగు మండల కేంద్రంలో స్థానిక జడ్పీహెచ్ఎస్(బాలికల) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏటూరు నాగారం మండల విద్యా శాఖ అధికారి గా పనిచేయుచున్న శ్రీ అనంతుల సురేందర్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, 38 సంవ త్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో అనేక పదవుల్లో విశిష్ట సేవలు అందించిన ఆనంతుల సురేందర్ విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించి, ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా లో పలు సేవలు అందించారని అన్నారు. అంతేకాక త్వరలోనే డి ఎ ల విడుదల మరియు మెరుగైన ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటన గౌరవ ముఖ్యమంత్రి చే ఇప్పించే భాధ్యత పి ఆర్ టి యు సంఘానిదే అని అన్నారు. పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల శ్రేయస్సుకై అనేక జీవో లు తేవడంతో పాటు అనేక ప్రయోజనాలు కల్పించడానికి పాటుపడే సంఘం పి ఆర్ టి యు సంఘం మాత్రమే అని అన్నారు.జీవో.11 , 12 లను సవరించి ఎస్ జి టి ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎం,ప్రమోషన్ ఇప్పించడంలో పి ఆర్ టి యు టీ ఎస్ సంఘం కృషి చేస్తుందని ,తప్పకుండా బీఈడీ, చేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎం, ప్రమోషన్ ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. జోన్ 1 లో మిగిలిపోయిన గెజిటెడ్ హెచ్ఎం పోస్టులకు కూడా ప్రమోషన్ ఇప్పించడంలొ కృషి చేశామని,కాని కొన్ని కారణాల వల్ల ఆగిందని,త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రి ని కలిసి ఇట్టి పిఎస్ హెచ్ఎం, గెజిటెడ్ హెచ్ఎం, ప్రమోషన్ ఇప్పించ దంతో పాటు, మెరుగైన హెల్త్ కార్డులను తీసుకుని రావడం తో పాటు వివిధ పెండింగ్ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని వివరించారు.ఇట్టి సమావేశంలో పి ఆర్ టి యు టి ఎస్, ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ దేవులపల్లి సత్యనారాయణ ,అధ్యక్షులు కాసర్ల రమేష్ ,ప్రధాన కార్యదర్శి శ్రీ వేం యాకుబ్ రెడ్డి , జంగాలపల్లి ప్రదానో పాధ్యాయులు శ్రీ సామల శ్రీనివాస్ , వివిధ సంఘాల బాధ్యులు ,వివిధ మండలాల ఎం ఈ ఓ గార్లు,వివిధ మండలాల ప్రధాన భాధ్యులు,ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సింగిల్ విండో డైరెక్టర్ నీలవర్ధన్ రెడ్డి
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక



వనపర్తి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ నీల వర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వర్షం వల్ల ప్రయాణ సమయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని, వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని, పరిమిత వేగంతో నడపాలని, అతివేగం వల్ల వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు.చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు.అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటుస్థంభాలు,ట్రాన్సాపార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. ఉద్భతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళరాదన్నారు.నది,నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని చెప్పారు.ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు రావాలని అయన కోరారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మంత్రి సీతక్క నిలబెట్టుకోవాలి.

సీఐటీయూ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కని కలిసి వినతి పత్రం అందజేత.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 31: అంగన్వాడి లకు ఇచ్చిన హామీ ప్రకారం టీచర్ కు రెండు లక్షలు ఆయాకు ఒక లక్ష రూపాయలు ఇచ్చి రిటైర్మెంట్ చేయాలని ఈ విషయంలో మంత్రి సీతక్క మాట నిలబెట్టు కోవాలని సిఐటియు ఆధ్వర్యంలో ములుగు లోని క్యాంపు కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో గత ప్రభుత్వంలో , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా అనేక ధర్నాలు పోరాటాల ఫలితంగా మంత్రి సీతక్క రెండు లక్షల రూపాయలకు రిటైర్మెంట్ పెంచుతామని చెప్పారు. కానీ ఆచరణలో పాత జీవో ప్రకారం టీచర్ కు ఒక లక్ష రూపాయలు, ఆయాకు 50,000 మాత్రమే అకౌంట్ లో వేస్తున్నారని అన్నారు. ఇలా అయితే సీతక్క మాట తప్పినట్టేనని ఆయన అన్నారు. కానీ ఈరోజు మంత్రి సీతక్కను కలిసిన సందర్భంగా మంత్రిగారు యూనియన్ నేతలతో ఇప్పుడు లక్ష రూపాయలు పడుతున్నాయి కానీ ఆ తర్వాత మిగతా 50 వేలు కూడా వేస్తామని చెబుతున్నారు. ఈ పని ఏదో కొత్త జీవో వచ్చినంకనే రిటైర్మెంట్ చేయొచ్చు కదా అని రాజేందర్ ప్రశ్నించారు. అలాగే బోన్ పరీక్షల విషయం లో కూడా అధికారులు పంపిన పేర్లు అందరికీ 65 సంవత్సరాల పైన ఉన్నట్టు ఒకే తీరుగా రిపోర్ట్ రావడం నమ్మశక్యంగా లేదని అన్నారు. ప్రమోషన్ పొందిన వారికి టీచర్ వేతనం ఇవ్వాలని కానీ ప్రమోషన్ ఇచ్చి కూడా హెల్పర్ వేతనం ఇస్తున్నారని సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సీతక్క డి డబ్లూ ఓ గారికి ఫోన్ చేసి యూనియన్ నాయకులు లేవనెత్తుతున్న సమస్యలు పరిష్కరించాలని ఆమెను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే సమ్మక్క, కే సరోజన, పద్మ రాణి, ధనలక్ష్మి, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట లో శ్రావణ మాస బోనాలు

మంగపేట // ప్రజా గొంతుక // ఆగష్టు (31):



శ్రావణమాసం పురస్కరించుకొని ములుగు జిల్లా మంగపేట మండలం లో ముత్యాలమ్మ తల్లికి. శివ సతుల ఆధ్వర్యంలో బోనమెత్తిన %ఖువ% గుర్రాల ప్రశాంత్ రెడ్డి గారు. ఈ యొక్క కార్యక్రమంలో. సబ్ ఇంజనీర్. అఖిల. జిల్లా ఇన్చార్జి మన పెల్లి వేణు. వల్లపు హరీష్. భాగ్యమ్మ. దశాలమ్మ, స్వరూప. శివసత్తులు పాల్గొన్నారు

## అభివృద్ధి పేరుతో అంతా శిథిలం

పదేళ్ల పాలనలో పాఠశాలలకు మరుగుదొడ్ల కరువు
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక






శిధిలావస్తలో ప్రభుత్వ ఆసుపత్రిలోని పలు విభాగాలు పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆసుపత్రి అభివృద్ధి, కళాశాల పటిష్టం కోసం కావలసిన నివేదికలను వెంటనే తయారు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నీరెండకు గొడుగు పట్టుకునే ఎంఎల్ఏ కాదు ఆయన ఎడతెరిపి లేని వర్షంలో సైతం ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన చర్యలపై అధికారులను అప్రమత్తం చేసే అతి సామాన్యమైన ఎమ్మెల్యే ఆయన శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి ఆసుపత్రిలో గల సమస్యలను గుర్తించారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలో ఆసుపత్రి సందర్శించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలలో కురుస్తున్న వర్షపు నీటి సమస్యలపై అధికారులతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను వెంటనే తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.రోగులకు మెరుగైన వైద్యం అందించే జిల్లా ఆస్పత్రి ఈ తరహాలో ఉంటే ప్రజారోగ్యాన్ని ఏ విధంగా కాపాడగలమని అధికారులను ఆయన ప్రశ్నించారు సత్వరమే ప్రభుత్వాసుపత్రిలోని సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారుచేసి తన అందించాల్సిందిగా అధికారులను ఆయన ఆదేశించారు అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి పరిశీలించారుకళాశాలలో మరుగుదొడ్ల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారుఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ గత పదేళ్ల క్రితం నూతన మరుగుదొడ్లు నిర్మించిన అవి నిరుపయోగంగా ఉన్నాయని వాటి వలన విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేదని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు మాట్లాడుతూ 15 రోజుల్లో కళాశాలలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఆదేశించారు అభివృద్ధికి సంబంధించిన నిధుల విషయంలో నివేదికలు తయారుచేసి ఇవ్వాలని ఎమ్మెల్యే వారికి సూచించారుయుపిఎస్ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంను ఆయన పరిశీలించి నాణ్యవంతైన ఆహారాన్ని విద్యార్థులకు కందించాలనీ వారికి సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వైద్యం విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో మద్దికుంట ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తోట కరుణాకర్. దివ్యంగుల సమితి అధ్యక్షులు
చిన్న పిల్లలను జాగ్రత్త గా చూడండి తల్లీ తండ్రులకు సూచన
కామారెడ్డి జిల్లా:
ప్రజా గొంతుక రామారెడ్డి ఆగస్టు. 31.24



కామారెడ్డి జిల్లాలో బాగా వర్షాలు కురుస్తున్న గ్రామ ప్రజలు.నేపథ్యంలో జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని బుధవార ఒక ప్రకటనలో తెలిపారు. వర్షం వల్ల ప్రయాణ సమయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని, వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని, పరిమిత వేగంతో నడపాలని, అతివేగం వల్ల వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు.చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు.అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటుస్థంభాలు,ట్రాన్సాపార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. ఉద్భతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళరాదన్నారు.నది,నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని చెప్పారు.ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు రావాలని అయన కోరారు.

## చివ్వెంల మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుని గా పెరిక దాస్ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: చివ్వెం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఐలాపురం గ్రామంలో ఆర్.సి.యం చర్చి లో సూర్యాపేట నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ జలగం డేవిడ్ రాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికైంది. నూతన కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు ధరావత్ సాల్మన్ లింగ నాయక్, దేవరప్పల రమేష్, సలహాదారులు పి, రవికుమార్, అధ్యక్షులు పెరిక దాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నపు కాలేబ్, ఉపాధ్యక్షులు ధరావత్ జ్యోతి నాయక్, ప్రధాన కార్యదర్శి కలకొండ పాల్, సహాయ కార్యదర్శి పాస్టర్ అబ్రహం, కోశాధికారి ధరావత్ రమేష్, మీడియా కన్వీనర్ విక్టర్ పాల్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ బోడ బాలాజీ, కలకొండ యోహాను, ఈదయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మీసాల గోవర్ధన్ మాట్లాడుతూ చివ్వెముల మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైందని అన్నారు. ఎన్నుకొనబడిన సభ్యులు రెండున్నర సంవత్సరాల పాటు మండలంలో జిల్లా కమిటీకి నియోజకవర్గ కమిటీకి అనుసంధానమై క్రైస్తవ సంఘాల కోసం సంఘ క్షేమం కోసం పనిచేస్తారని వారన్నారు గ్రామాలలో సమాధుల కి స్థలాలు చర్చలకి ప్రారి మరమ్మతులకు నిధులు ప్రభుత్వాలు కేటాయించాలని తెలిపారు. చివ్వెంల మండల నూతన అధ్యక్షుడు పెరిక దాస్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి జిల్లా కమిటీ నియోజకవర్గ కమిటీ పెద్దలు ఈ బాధ్యతని అప్పగించినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. మండల పాస్టర్లు భారీ వర్షం లో కూడా పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు చెప్పారు. మండలంలో క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం కమిటీ పని చేస్తుందని క్రైస్తవ సంక్షేమ అభివృద్ధిని సాధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పాస్టర్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి కాపర్తి సైమన్, సలహాదారులు ధరవత్తు లాజర్ నాయక్, ట్రెజరర్ పూజర్ల సామెల్ కిరణ్, నియోజకవర్గ అధ్యక్షులు జలగం డేవిడ్ రాజు, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు జి, సల్మాన్ రాజు, పెన్ పహాడ్ అధ్యక్షులు గంటే పంగి ఇమాన్యుల్, ఆత్మకూరు అధ్యక్షులు కోట సాంసన్, మోతే అధ్యక్షులు ఎల్ లాజర్, నియోజకవర్గ వర్క్ ప్రెసిడెంట్ కొక ఏసురత్నం, ప్రధాన కార్యదర్శి సాల్మన్ లింగ నాయక్, నియోజకవర్గ సలహాదారులు పేరాల రాజరత్నం, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరు ఎజ్రా, ఆత్మకూరు ప్రధాన కార్యదర్శి కోట యోహాను, కదురు సంజీవ్ కుమార్, డి వెంకన్న ఏ దేవిద్రాజు ఎప్సిబా మోతే కొరునేలి పాస్టర్ ఏలియా రాజేష్, సూర్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.